


# దెయ్యం

ఊరు ఊరంతా ఒకటే అట్టుడికి పోయినట్టుడికి పోయింది!

నెల కిందట చచ్చిన ఆదెమ్మ దెయ్యమయి కోడలి మీద వాలిందిట! ఎక్కడ ఇద్దరు అమ్మలక్కలు కలిసినా ఇదే ప్రస్తావన!

"బతికుండగా కోడల్ని పీడించింది చాలక చచ్చాక కూడానా?!"

"దానికేం తీరనికోరికలుండిపోయేయో?"

"మనవణ్ని కనమంటోంది!"

"బతికున్నన్నాళ్లూ కొడుకుని కొంగున కట్టుకుంది! సరిగా కాపరం చెయ్యనిచ్చిందా పాడా?!"

"అమ్మ పక్కనే పడుకొనేవాడు అడారి వెధవ! కూచో అంటే కూచో! నిల్చో అంటే నిల్చో!"

"అందుకే పిల్లా పీచూ లేకుండా తగలడింది దాని కాపరం! పాపం!"

"ఇప్పుడు దెయ్యమై కనూ అంటే కనడానికీ, ఒద్దూ అంటే మానడానికీ యిదేమన్నా గారిడీనా?" ముసి ముసి నవ్వులు నవ్వింది ఓ యువతి—

"బాగా చెప్పేవ్! ఐనా అందరూ నీ వంటి అదృష్టవంతురాళ్లే ఉంటారా? మొగుడి గాలి తగిలేసరికి చాలు, కొడుకు నెత్తుకుంటున్నావ్?" యోగ్యతా పత్రం ఇచ్చింది మరొకామె.

"పిల్లల్ని కనడమూ ఒక గొప్పేనా? ఆపేయండి మహాప్రభో అని మొర పెట్టుకుంటే ఈసారి విన్నారు!" అన్నది పిల్లల కోడి సిగ్గు పడుతూ.

ఓ పెళ్ళి కాని పిల్ల అడిగింది... "అమ్మ నను వెళ్ళనివ్వలేదు! ఆదెమ్మ దెయ్యం ఎప్పుడు వాలిందిట కనకంమ్మీద?"

"మళ్ళీ చూడలేవు పిల్లా! అదెప్పుడు వాలిందో చెప్పి వాలుతుందా? ఇంక, వాలిన దగ్గర్నించి ఒక ఊపు ఊపేస్తుంది కదా! మంచి ఆరోగ్యంతో పిట పిట లాడుతోంది కాబట్టి కనకం కాచుకో గలుగుతోంది! ఇంకోరైతే చద్దురు ఈ పాటికి!"

"ఆ ఇంటి మీద నిఘా వేసిందిట దెయ్యం! అర్ధరాత్రి తెల్లటి ఆకారం అక్కడ తిరగడం ఎందరో చూసేరు!"

"అమ్మబాబోయ్! నా కగపడితే గుండాగి చస్తాను!"

"ఓ -దెమ్మోయ్! నీకో దండమమ్మా! చచ్చేవ్! స్వర్గానికి పోకుండా ఇక్కడెందుకే మమ్మల్ని పీక్కుతింటున్నావ్? నీ కోడలేం చేసిందే పాపం! నువ్వు నీ కొడుకు పుట్టగానే ముండమోసేవని చెప్పి, నీ కోడల్ని మొగుడుండగానే ముండమోపిని జేసేవ్ కనక పోతే దాంది తప్పా! వదిలి పెట్టమ్మా వదిలిపెట్టి! కంటుంది! ఎంతకాలం లేదు! ఇంకా పాతికేళ్లోగా దానికి!" అంటూ ఓ వృద్ధ సువాసిని రెండు చేతులూ ఎత్తి కనిపించని ఆదెమ్మ దెయ్యానికి మొక్కింది!

మగాళ్ళా ఇదే చర్చ!

"దెయ్యాలంటే ఇంతవరకూ నమ్మేవాణ్ణి కాను కానండీ ఈ దెయ్యాన్ని చూసాక!" అంటూ ఒకాయన అనగానే...

"ఆదెమ్మ దెయ్యాన్ని చూసేరా?"

"అంటే ఆ వాలడం, ఆ పూనకం! ఓ సారి చూసేక మరి చూడకూడ దనిపించే టంత భయం వేస్తుందంటే నమ్మండి!"

"భయమా?"

"ఆ ఆడకూతుర్ని దెయ్యం పెట్టే అవస్థ చూసి! ఆ ఊగిపోవడం ఏమిటి?! ఆ కేకలూ పెడబొబ్బలూ ఏమిటీ?" మరొహరైతే పదినిముషాలకే సొమ్మసిల్లి పడిపోదురు!"

"భూత వైద్యుడికి చూపిస్తే బాగుంటుంది!"

"అదీ అయింది! వాళ్ళకీ అంతు పట్టడం లేదు పుంజాలు తెంపుక పోతున్నారు! అదేం దెయ్యమో ఏమో?!!"

* * *

రాత్రి పది గంటలయింది-ఊరు మాటుమణిగింది.

వంటిల్లు కడిగి, ఎక్కడి సామానక్కడ ఎత్తిపెట్టి, తన గదిలోకి వచ్చింది కనకం. ఇంటో వాడే చీర విప్పేసి పువ్వులు, పువ్వుల ఫుల్ వాయిల్ చీర కట్టుకుంది పలచటి రవిక తొడిగింది లోన బ్రాసరీ లేకుండా.

పోత పోసిన బంగారు విగ్రహంలా మెరిసిపోతూ ఉన్నా ముఖానికి పౌడర్ తేలికగా అద్దింది

చేపల్లాటి ఆమె కళ్ళకి కాటుక అవసరం ఏముంది? ఐనా కాటుక పెట్టుకుంది–

జడలో మల్లెపూలు, మరువం, దవనం కలిసిఉన్న దండని ముడుచుకుంది ఉండగా చుట్టి.

అదయ్యాక అద్దంలో తన రూపాన్ని చూసుకుంది ఏమా అందం! ఏమా రూపం! తన అందం చూసుక తనకే కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్నాయే! ఒక్క లిప్తకాలం ముఖంలో విషాదం, వెనువెంటనే ఆనందం–

పక్కనున్న పడక గదిలోకి వెళ్ళింది ఈ గది మూసి–

పడక గదిలో డబల్ బెడ్‌మీద నూకారావు గుర్రు పెట్టి నిద్రపోతున్నాడు – భర్త పడుకున్న మంచంమ్మీద కూర్చుంది కనకం. అతడి మీద చెయ్యి వేసి కుదిపింది – ఆమె ఆరోగ్యమైనది, బలమైనది ... ఒడ్డూ పొడుగూ ఉన్నది ... అతడు ఆమెకన్న ఒక అరంగుళం పొట్టి! సన్నగా పీలగా ఉంటాడు —అందువల్ల ఆమె కుదుపుకి ఊగిపోయేడు—

"ఏమండోయ్ శ్రీవారూ! అప్పుడే అంత నిద్రా! ఇంకా పదైనా కాలేదు?" అంది గోముగా అతడి మీదకి వాలి, అతడి గుండెలకి తన వక్షాలని ఆన్చి, బుగ్గకి బుగ్గ తగిల్చి–

నూకారావు, కళ్ళు విప్పబోయి, విప్పలేక, "ఏంగొడవ! పడుకుందూ!" అంటూ మగతగా అని ఇటునించటు తిరిగి పడుకున్నాడు!

కనకం నిట్టూర్చింది – కాని ప్రయత్నం మానలేదు – చేతులు అతడి చుట్టూ కోమలంగా వేసి, అతడ్ని తన కౌగిలిలోకి తీసుకుంది–"అప్పుడే ఏం నిద్దండీ బాబూ! మీ అమ్మ బతికున్నప్పుడెలానూ లేదు! ఈ ఈ గది తలుపులు ఆవిడగారు ఎప్పుడూ ముయ్యనివ్వలేదు! గుమ్మం ముందే చాప పరుచుక పడుకొనేది! ఆవిడ కాపలా ఇంక లేదు! ఇవాళన్నా పెళ్ళాం మొహం ఎలా ఉందో చూడండి!" అంటూ అతడి పెదవుల్ని తన పెదవులతో ముట్టుకుంది–

పాతరోజులొక్కసారిగా గుర్తొచ్చేయామెకు!

* * *

త్వరలో ప్రారంభం!
కొత్త సీరియల్


# ప్రేమదేవత

రచన:
భీశెట్టి శారదా లక్ష్మణరావ్

## పవిత్ర రుద్రాక్ష


1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు. శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి కరపత్రం పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
**(A.M.) SONEPAT.131001.**



సంతానము గర్భాశయ వ్యాధులు, సెక్స్ అంతరంగిక సమస్యలు, సుఖవ్యాధులు, మొలలు, చర్మవ్యాధులకు అనుభవ చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు.

సరోజ నర్సింగ్ హోమ్,
డాక్టర్ యస్. సరోజిని, డాక్టర్ వి. మధు
H.O. కొత్తపేట చౌకు, కె. టి. రోడ్,
విజయవాడ—1.
బ్రాంచి: శీలంవారివీధి, జిన్నాటవర్, గుంటూరు.




# దెయ్యం

లేక లేక కలిగిన సంతానం నూకరాజు ఆదెమ్మకు! నెల రోజుల పసికందు ఎలక పిల్లలా ఉండేవాడుట - పోతాడని భయపడింది -బతికేడు. కాని వలికిపిరంలా ఉండేవాడుట. పులిపాలు తెప్పించి, ఏవో మందులూ మాకులూ నూరించి పట్టింది. బతికేడు కాని ఎప్పుడూ ఏదో ఓ రోగమే. నూకాలమ్మకి మొక్కుకొని, నూకారావని పేరు పెట్టింది. పేరుకు తగ్గట్టు నూకలానే ఉండేవాడు.

ఐదో ఏడు వచ్చేసరికి హటాత్తుగా ఆదెమ్మ భర్త గుండెపోటొచ్చి స్వర్గస్తుడవడంతో, ఆమెకీ లోకంలో ఈ పసికందూ, రెండతస్తుల ఇల్లూ, పాతిక ఎకరాల మాగాణి మాత్రం మిగిలింది! ఇల్లు కింద భాగం అద్దెకిచ్చి మీద భాగం తనుంచుకుంది ఇంటి అద్దె భూమి శిస్తులతోను ఇల్లు గడిచేది. కొడుక్కి విద్యా బుద్ధులు చెప్పించి, స్వయంగా కొడుకు ఆలనా పాలనా చూసేది. ఒక్క క్షణం వదిలేది కాదు. ఎం. ఏ. చదువుకి తనూ కొడుకుతో పాటే విశాఖపట్నం వెళ్ళి ఇల్లు అద్దెకు తీసుకుని వుంది. అమ్మని చూడలేకపోతే క్షణమన్నా ఉండలేడుట. ఎం. ఏ అయ్యాక ఇక్కడ కాలేజీలోనే హిస్టరీ లెక్చరర్ ఉద్యోగం సంపాదించి పెట్టింది. కాని...

కొడుక్కి పాతికేళ్ళు వచ్చినా పెళ్ళి సంగతెత్తదు! ముప్ఫయి ఏళ్ళు మీదపడ్డా ఎత్తదు! "ఏం ఆదెమ్మా? నీ కొడుక్కి పెళ్ళి చెయ్యవా?"

"ఏం ఆదెమ్మా! మనవడ్ని ఎత్తుకోవాలని లేదేంటి?" "మాకోబూరిముక్క పెట్టవా?" ఇలా ఇరుగు పొరుగు అమ్మలక్కలు పొడుచుకతినగా తినగా సంబంధం గురించి గాలించడం ప్రారంభించింది.

ఎన్నో ఆంక్షలు! పిల్ల కాలేజీలో చదివి ఉండరాదు. తెల్లగా ఉండాలి. అందంగా వుండాలి. కొడుక్కన్న ఎత్తుగానూ, బలంగానూ ఉండరాదు! వారికి ఆస్తిపాస్తులుండాలి. దండిగా కట్నం ఇవ్వగలిగిఉండాలి. పిల్ల అమాయకురాలూ, పల్లెటూరి వాళ్ల లక్షణాలూ కలిగుండాలి. ఎంత వెతికినా కనిపించక మరో ఐదేళ్ళు గడిచిపోయేయి.

నూకారావుకి పెళ్ళి కాకనేపోను! కాని ఓసారి ఆదెమ్మ అమ్మవారి కోవెలకి వెళ్ళినపుడు ఓ కన్య కళ్ళపడింది! సన్నంగా,

> **లేరు! లేదు!!**
>
> అనుభవానికి
> మించిన
> గురువు లేరు!
> ఆత్మకు మించిన
> సాక్ష్యం లేదు!!
>
> — యస్ యస్. రెడ్డి

తెల్లగా, పిండుగా, అందంగా, అమాయకంగా అగుపడిన ఆ పడుచు తన కోడలైతే బాగుణ్ణనిపించింది కొబ్బరికాయ కొట్టగానే వెళ్ళిపోక, ఆపి నీ వెళ్ళిపోనివ్వక. మాటల్లోకి దించి పుట్టుపూర్వోత్తరాలడిగింది. తన కులమే! గోత్రాలూ కుదిరేయి! పదో క్లాసు పరీక్షతో చదువు చాలించింది అమ్మాయి! తండ్రికి వ్యవసాయం వుంది. ఒకే కూతురు, నలుగురు కొడుకులూ. కోనసీమ వాళ్ళది. ఇక్కడ మేనత్త ఇంటికి చుట్టపు చూపు కొచ్చిందిట.

ఆదెమ్మ వెంటనే మంతనాలు జరిపింది. మూడునెలలు తరువాత పాతికవేల కట్నంతో, జావేరితో కనకమహాలక్ష్మి ఈ ఇంట అడుగు పెట్టింది.

* * *

కనకం నిట్టూర్చిందిప్పుడు, ఎంతకుదిపినా లేవని భర్తని చూసి!

ఈ ఇంటి కోడలిగా అడుగు పెట్టింది కాని, ఇదొక ఖైదనీ, తన భర్త మానసికంగా ఆమెను పదేళ్ళ పసికందప్పుడు చూసినట్టుగానే చూస్తున్నాడనీ, తాను ఈ ఇంట ఇరుక్కున్న ఒక ఆడ ఖైదీ అని, తన భర్తకి అమ్మముందు వణుకని, నోరూ వాయీ లేని బొమ్మలా ఆమె గద్దించేసరికి ఐపోతాడనీ తెలుసుకొనేసరికి చేతులు కాలిపోయేయి! మరి ఆకులు పట్టుకొని లాభం ఏముంది? ఇన్నాళ్ళకి విముక్తి దొరికింది!!

"లేవండి సార్ లెక్చరర్‌గారూ! ఎప్పుడూ స్టూడెంట్లకే లెక్చరర్లా? నాకు ఇవ్వండి ఉపదేశాలు!" అతడ్ని కుదిపింది.

లేవక తప్పలేదు నూకారావుకి

దినవారాలయ్యేక ఇవాళే మాసిక తద్దినం పెట్టేడు. అలసిపోయి ఉన్నాడు. దానికితోడు పేపర్లు దిద్దడం.

"అలిసిపోయేను కనకం! నిద్రపట్టేసింది!" ఆమె కళ్ళలోకి ప్రేమగా చూస్తూ, ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. రక్తం కాస్త వేడెక్కగా గట్టిగా పెదవుల్ని ముద్దు పెట్టుకున్నాడు. అంతే...!

ఒక్కసారి బిగుసుక పోయేడు! ఒళ్ళు చవ్వున చల్లారిపోయింది! కాళ్ళూ చేతులూ అతడివి వణకడం ప్రారంభించేయి.

"ఏమిటిది? ఎందుకిలా అయిపోయేరు?" కంగారుగా అందామె.

"అమ్మ! అమ్మ!" గొంతు తడి ఆరిపోగా అన్నాడు. "మీ అమ్మ చచ్చి నెలయిపోయింది. ఇంకా ఎక్కడుంది?"

"అమ్మ చూస్తోంది! నీ వెనకనే వుంది అమ్మ!" భయంతో కరుడుకట్టుక పోయేడు నూకరావు.

చుట్టూ కలయజూసింది కనకం! ఎవ్వరూ లేరు! ఎందుకో జడుసుకున్నాడు! వాళ్ళ అమ్మ ఉంటే వీపు నిమిరేది ఈ ముప్ఫయి ఐదేళ్ళ పసివాడిని! ఆమె అతడ్ని బుజ్జగిస్తూ వీపు నిమిరింది. ఆమె ముట్టుకుంటున్నకొద్దీ మరింత బిర్రబిగుసుక పోయేడు- "నీమీదే వాలిందమ్మ! అమ్మ బాబోయ్!"

"నామీద వాలడం ఏమిటండీ?"

"అమ్మ దెయ్యం! అమ్మా అలా చూడకు! నిన్నెప్పుడూ మరిచిపోనే! నువ్వే నాకు సర్వస్వం! కనకం నాకేమీ కాదు! కనకంని ముట్టుకోను! ఒట్టు అలా చూడకే!" వణికిపోతున్నాడు మానవుడు.

కనకానికి భయం వేసింది లేచినిలుచుంది. ఇరుగు పొరుగు వాళ్ళని పిలుద్దామనుకుంది. కాని వారు మాత్రం ఏం చెయ్యగలరు?

నిలబడింది. బీరువాకున్న అద్దంలో తనని తాను చూసుకుంది! అంతే... ఆమెకు విచిత్రమైన అనుభూతి కలిగింది. ఆమెను చలిటి వేళ్ళు తడుముతున్నట్టనిపించింది. తన ఉనికే తనకు గుర్తు రాకుండా పోయినట్టయింది. శరీరం స్వాధీనం తప్పింది. "ఒరేయ్! నూకాలూ!" ఒక్క గావుకేక పెట్టింది!

"అమ్మా!!" అంటూ గజగజ వణుకుతూ ఆమె కాళ్ళమీద పడ్డాడు నూకారావు.

కనకం విలయ తాండవం చేసింది. నూకారావ్‌ని ఫుట్‌బాల్‌ని కొట్టినట్టు కాళ్ళతో కసిదీరా కొట్టింది ఏబోదిబోమని తలుపు తెరుచుక పరుగుతీసేడు నూకారావు క్రింద వాటాలో అదెకుంటున్న ఒక సంసారాన్నీ, మరో బ్రహ్మచారి యువకుడ్నీ కేక వేసు కొచ్చేడు!

వారు మాత్రం ఏం చెయ్యగలరు!?

రెండు గంటల కాలం కనకం ఊగిపోయింది. జోగిపోయింది. ఆమె రవికని చింపేసుకుంది. చీరను తునాతునకలు చేసుకుంది. బ్రాసరీ అయినా లేని ఆమె శరీరం మెరిసిపోతూ అగపడగానే, మగాళ్ళని బయటకి పొమ్మన్నారు. ఆమె నగ్నత్వం ఎవరికీ అగపడ లేదు, ఆమె మీది దెయ్యపు భయంకర ఆకారమే కాని!

అలా ప్రారంభం అయింది పూనకం—

* * *

పూనకం ఎప్పుడూ రాత్రే జరిగేది. మొగుడు తన దగ్గర కూచున్నప్పుడే జరిగేది. పూనకం వస్తోందన్న కొన్ని చిహ్నాల వల్ల గ్రహిస్తాడు నూకారావు కులాసాగా కనకం మాటలు రువ్వుతుంది. కులుకుతూ సమ్మోహనంగా నవ్వుతూ కాముకతతో నిండినచూపులు విసురుతుంది. జడ ముందుకు విసురుకుంటుంది వక్షాల మధ్యకు పడేలా. పూల వాసన చూస్తుంది. మత్తుగా చూస్తూ అతడి భుజంమ్మీద చెయ్యి వెయ్యగానే అర్థమయిపోతుంది నూకారావుకి! పారిపోవాం అని ప్రయత్నించగా, "ఏం అలా వున్నారు? ఏమయింది?" అంటూ ఒళ్ళు పట్టుకుంటుంది, కౌగిలించుకుంటుంది. వణికి పోతాడు గజగజా!

"అదేంట్రా! అలా వణికి పోతున్నావు నూకాలూ?!" అని ఆమె అనగానే కాళ్ళ మీద పడిపోతాడు. "అమ్మా! ఎందుకే ఇలా మమ్మల్ని పీడిస్తావు!? ఏం కావాలే నీకు?"


"ఏం కావాలా? తెలీదట్రా! మొగాడివి కాదట్రా? ఎప్పుడా నాకు మనవడ్నిస్తావు? చెప్పరా!" "నన్నేం చెయ్యమంటావే? ఎప్పుడన్నా మమ్మల్ని సుఖంగా కాపరం చెయ్యనిచ్చేవా? ఎప్పుడది నా దగ్గిరికొచ్చినా హడలు కొట్టేస్తున్నావు! బతికున్నన్నాళ్ళూ గుమ్మం దగ్గరే పడుకుంటివి! తెల్లవార్లూ తెరిచేసే ఉంటివి దగ్గుతూ! నన్ను చావమంటావుటే!"


"నామీద నీకు ప్రేమ లేదురోయ్! పెళ్ళామే బెల్లం అయిపోయిందిరోయ్! దాని చంక నాకుతున్నావురోయ్ నువ్వు! అది గజ్జల గుర్రంరా నాయనా! నీ కళ్ళు కప్పి ఎన్ని నాటకాలన్నా ఆడుతుందిరా! అందుకేరా నా కాపలా! ఇప్పుడుండు దాన్తో! కాదన్నావా! దానిమీదే ఉన్నాను నేను! మరోడ్ని తలచుకోనన్నా లేదు! మనవడ్ని కను! నే వదిలిపోతాను! రా! మంచమెక్కు!"

నూకారావుని, కనకంమ్మీద వాలిన తల్లి దెయ్యం కనకం రూపాన పట్టుకోబోగానే, కుయ్యోం, మొర్రోమని పరుగు తీస్తాడు. పట్టుకుంటులది ఒక్కొక్కప్పుడు. ఛీతకతంతుంది. "భడవా! నా మాట కాదని పారిపోడానికి ఎన్ని గుండెల్రా!"

ఈ గొడవకి మళ్ళా ఇరుగు పొరుగులు తయారు!

రెండు గంటల పూనకం తరువాత సొమ్మసిల్లి పోతుంది! నగ్నంగా ఉన్న ఆమె మీద దుప్పటి కప్పుతారు అమ్మలక్కలు. నూకారావు మరి ఆ రాత్రి ఆమె చుట్టు



డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్. వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము అయిందా వేయ
వలసరము లేదు. హస్త
ప్రయోగం, నరముల బల
హీనత, శీఘ్రస్కలనములక
ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్ : 700, 1010.

మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్, టవల్స్,
కార్ సీట్ కవర్స్, సోఫా కవర్స్ కు
దర్శించండి
ఫోన్: 73704
డెకార్స్
V.H. కాంప్లెక్స్, బీసెంట్ రోడ్
విజయవాడ-2.
PAPUB

హిందుదేశములో ఎక్కువగా అమ్ముడుబోవు
రిఫ్రిజిరేటర్
KELVINATOR
ఎక్కువగా దీనిని ఎందుకు ఎన్నుకొంటారంటే
★ క్వాలిటీ కంట్రోల్ దీనికిదే సాటి
★ జీవితకాలం మన్నుతుంది,
★ ఆటోమెటిక్ మెగ్నట్ డోర్ పిస్టన్
కలది.
★ తక్కువ కరెంటు కన్‌సంప్షన్ కలది.
★ అనువైన సైజులలో తయారైనది.
గుడ్ విల్ అండ్ కో,
మెయిన్ రోడ్, గుంటూరు.
ఫోను : 20146
TARA-GWC 41782 Tel

## దెయ్యం

పక్కకి పోదు! ఆమె వంటరిగా ఆగదిలో... చీకట్లో!

* * *

ఎన్నో పూజలు చేయించేడు మంత్ర గాళ్ళని పిలిపించి చూపించి, తాయెత్తులు కట్టించాడు మహామహా భూత వైద్యులని పిలిపించి గడివేయించి, దెయ్యాన్ని పిలిపించి మాట్లాడించేడు!

"ఏం కావాలి నీకు అదెమ్మా? ఎందుకు వదలవ్ ఈ ఇంటిని?" భూతవైద్యుడు అడగ్గా, గడిమధ్యని కూర్చున్న కనకం అంది... "నాకు మనవడు కావాలిరా!" "కావా లంటే వాడికు! నువ్వు వాలగానే నీ కొడుకు హడలి చస్తున్నాడు!" "ఒరే నూకాలూ! నేను వాలకపోయినా నువ్వు దాన్ని చూడగానే జడుసుకుంటున్నావురా! ఇంకేం కంటావురా మనవడ్ని! నాకింక ఈ ఇంటినించి విముక్తి లేదా? నాకు మాత్రం ఉండాలని ఉందా? స్వర్గంలో దేవతలు పిలుస్తున్నారు! అదుగో అయన మహారాజులా రంభా ఊర్వశులతో కులుకుతున్నారు! ఎప్పుడొస్తావే అదెమ్మా అంటున్నారు! వేగం మనవడ్ని కనరా!"

తరవాత భూతవైద్యుడు అన్నాడు... "విన్నారుకదా బాబూ! మీరూ మీ ఆవిడా ఈ ఇల్లు వదిలి పోయిగా ఊళ్ళు తిరిగిరండి! కొత్త దంపతుల్లా సరదాగా ఉండి రండి! తప్పక ఆవిడ కోరిక తీరుతుంది!"

అతడి మాట ప్రకారం (ఓ నెల్లాళ్ళు సెలవు పెట్టి, రెండు, మూడువేలు పట్టుకుని కాశ్మీరు వెళ్ళేడు భార్యని తీసుకొని-ఆ అంద మైన పరిసరాల్లో ఎంతో హాయి అనిపించింది. అదెమ్మ దెయ్యం ఆగపడలేదు మరి!

ఆ రాత్రి ఖరీదైన హోటల్ గదిలో, భార్యని దగ్గరకు తీసుకున్నాడు.

కనకం,తృప్తిగా చిరునవ్వు నవ్వింది అతడ్ని తన కదుముకుంటూ.

కాని...ఆ చిరునవ్వు చూడగానే బిగుసుక పోయేడు-కాళ్ళూ, చేతులూ వణికేయి-పుంపత్వం తలవంచుకుంది!

"ఇక్కడా ఇంతేనే!" కనకం నిట్టూర్చి అంది!

"ఏం చెయ్యమన్నావ్? అమ్మ కనిపిస్తోంది నీ కళ్ళలో!"

నెల్లాళ్ళ ఉందామనుకున్న నూకారావు పదిరోజులకే తిరిగి రావడం ఎందరికో ఆశ్చర్య పరచింది!

* * *

ఒకనాడు కనకం అంది భర్తతో... "మీరేమో వేరే గదిలో ఒక్కరూ పడుకుంటు న్నారు! నన్నొక్కర్తినీ ఆ గదిలో పడుకో మంటున్నారు! నాకెంతో భయంగా ఉంది!"


"నేను నీతో ఉండగానే అమ్మదెయ్యం వాలుతోంది! ఏం చెయ్యమంటావ్? నేను నీకు దూరంగా ఉండగానే చూసేవా, దెయ్యం నిన్ను పూనడంలేదు!" పెద్ద బరువు తగ్గి నట్టన్నాడు.

"అని మీరనుకుంటున్నారు! నిన్న రాత్రి బాత్ రూమ్‌కి వెళ్దామని లేచేను. తలుపు తీసుక వెళ్ళబోయేసరికి నా గది తలుపు అవతలే ఉంది ఒక తెల్లటి పొగలాంటి ఆకారం! గుండె ఆగిపోయినంత పనయింది! కేక వెయ్య బోయేను! గొంతు పెగులేగా? నన్ను చూడ గానే గబగబా కిందకి దిగి వెళ్ళిపోయింది. మొహం నావేపు పాదాలు వెనక్కీ ఉన్నాయి! వెంటనే దెయ్యం అని పోల్చేను! మిమ్మల్ని లేపుదామంటే మీరు లోన గెడపెట్టుక పడు కున్నారు!"

నూకారావుకి కాళ్ళూ చేతులూ చల్లబడి పోయేయి! "అది మా అమ్మ దెయ్యమే! ఈ ఇల్లు పట్టుక వదలు! ఏం చేద్దాం?"

పొత్తికడుపు కేన్సరు తగ్గుదల

ప్రపంచంలో మొత్తంమీద పొత్తి కడుపు కేన్సరు తగ్గుతున్నట్లు పశ్చిమ జర్మని ప్రొఫెసరు క్రిస్టియన్ హెర్ఫార్త్ తెలియచేశారు. అయితే దీనికి స్పష్ట మైనకారణాలేమిటో తెలియదు. ఈరకం కేన్సరువ్యాప్తిలో ప్రాంతీయ భేదంకూడా వున్నట్లు అయన తెలియచేశారు ఉదా హరణకు జపానులో కంటే అమెరికాలో ఈరకం కేన్సరు తక్కువగా వుంది ఇటీవల మ్యూనిచ్‌లో జరిగిన 16వ జర్మను కేన్సరు సమావేశాలలో శ్రీ హెర్ఫార్త్ పై వివరాలను తెలియ జేశారు. కఠినమైన ఆహార నియమాల వలన ఈరకం కేన్సరు తగ్గుతున్నట్లు మరో శాస్త్రవేత్త ప్రొ డీటిచ్ స్మెకల్ తెలియచేశారు



# ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

## జననీ జన్మభూమిశ్చ

తన్ను కన్నతల్లి, తాను పుట్టిన ఊరు స్వర్గం కంటె గొప్పవని పెద్దలు ఎప్పుడో చెప్పారు. సహజంగా ఆ రెంటిపైనీ అభిమానం కూడా ఉంటుంది. కని పెంచి, పెద్ద చేసి, విద్యాబుద్ధులు నేర్పించిన తల్లిని, వార్ధక్య దశలో పోషించవలసిన బాధ్యత పుత్రులది. ఆ విధంగానే తాను పెద్దవాడై విద్యలో ఉత్తీర్ణుడైన తర్వాత పుట్టిన దేశానికి సేవ చెయ్యవలసిన బాధ్యత ప్రతివానికీ ఉన్నది.

అయితే విద్యార్థికులైన వారు ఇలా సేవ చేస్తున్నారా? అని ఆలోచించాలి.

మన దేశం సర్వమత సామరస్యానికి, వివిధ జాతుల సామానత్వానికీ పేరు పొందినది. జనసంఖ్య ఎక్కువ. ఉద్యోగావకాశాలు తక్కువ. అడుగున పడిన జాతులను ఉద్ధరించాలంటే జాతి ప్రాతిపదికపై ఉద్యోగాల కేటాయింపు జరుగవలసి ఉన్నది. యోగ్యతకు ప్రాముఖ్యం లేదు. అందువల్ల ఉన్నత విద్యను అభ్యసించిన వారు ఉద్యోగాల కోసం దేశం విడిచి విదేశాలకు వెళ్ళవలసి వస్తున్నది. అక్కడ ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెంది సుఖంగా జీవితాన్ని గడుపుతున్నారు. తమ వారికి కొంత ధనాన్ని పంపుతూ తృప్తి పడుతున్నారు. దీనివల్ల పై దేశాలకు మేలు కలుగుతుంది. మన దేశానికి మాత్రం వారి విద్యవల్ల ప్రయోజనం కలగలేదు. అట్టి విద్యార్థికులు దేశంలోనే ఉన్నట్లయితే పెక్కు విధాల దేశాభివృద్ధికి ఎంతో అవకాశం ఉండేదని ఇప్పుడిప్పుడే గుర్తించడం జరుగుతున్నది.

విదేశాలకు వెళ్ళిపోయిన వారికి జన్మభూమిపై ఆదరాభిమానాలు లేవని అనుకోలేము. అట్టివారు తిరిగి స్వదేశానికి వచ్చి, తమ మేధాశక్తిని ఇక్కడ ఉపయోగించి దేశసేవ చెయ్యడానికి తగిన అవకాశాలను కలిగిస్తే స్వదేశానికి రావడానికి కుతూహల పడతారు. మేధాశక్తికి గుర్తింపు ఉండాలి.

దేశంలో వనరులు ఉన్నంత మాత్రాన అభివృద్ధి కలగదు. వాటిని తగిన విధంగా ఉపయోగంలోకి తెచ్చే మేధాశక్తి కూడా ఉండాలి. దేశాభ్యున్నతి కోరేవారు ఈ విషయాన్ని గుర్తించి, మేధాశక్తి దేశంలో ఉపయోగపడే మార్గం చూడాలి.

---

"మన గదులకి ఎటాచ్డ్ బాత్‌రూమ్‌లు కట్టించండి!"

"అది ఖరీదైన వ్యవహారం!"

"రెండెకరాలమ్మండి!"

"వచ్చే ఏడు చూద్దాం! ఈలోపున వదిలి పోదా?"

సాధారణంగా నూకారావు లేవడు రాత్రి. కాని ఆ రోజు అర్ధరాత్రి లేచేడు, కనకానికి తెల్లటి ఆకారం అగపడిన నెల తర్వాత — అమావాస్య రాత్రి! తన గది తెరుచుక బయట కొచ్చి స్విచ్ వేసేడు — దీపం వెలగలేదు కారిడార్‌లోది. ఏమయింది? బల్బు పాడయిందా? అంతలో...!

కనకం గదిలోంచి తెల్లటి ఆకారం బయట పడింది!

కెవ్వున కేక వేసేడు! "అమ్మో! అమ్మ దెయ్యం!!"

దెయ్యం గాలిలో తేలుతూ పోయినట్టు కిందకి పోయింది! చీకట్లో కలిసిపోయింది!!

భర్త కేక విని కనకం తన గది తలుపు తెరుచుక వచ్చింది పరుగున ... "ఏమయిందండీ?"

"నీ గదిలోంచి దెయ్యం బయటకొచ్చింది!" వణికిపోతున్నాడు.

"నా గదిలోంచా! తలుపు గడపెట్టి నిద్ర పోతున్నానే!"

"దెయ్యాలకి గడలడ్డుతాయా?" ఆ రాత్రి నిద్రపోలేదు సరికదా మరే రాత్రీ బయటకు రావడం మానుకున్నాడు నూకారావు!

*　　*　　*

ఒకనాడు రాత్రి చాలాకాలం తరవాత దెయ్యం వాలింది కనకంమీద. విపరీతంగా ఊపేసింది కనకాన్ని! "ఒరే నూకాలూ! మరి నేను కనిపించనా! నీ పెళ్ళాంతో ఇవాళ్ళించీ హాయిగా ఉండరా! ఎనిమిది నెలలు తిరక్కుండా పండంటి కొడుకుని ఎత్తుకుంటావు!" అని ఆదేశించింది.

దెయ్యం ఆదేశాన్ని ఆ రాత్రే పాలించేడు నూకారావు తన పురుషత్వాన్ని పరీక్షకి పెట్టేడు మర్నాడు కనకం మళ్ళా అతడి గదిలోకి వెళ్ళబోయేసరికి "వద్దు! నీ గదిలోకి పోయి పడుకో!" అన్నాడు మొగుడు.

ఏడు నెలలు నిండేసరికి పండంటి కొడుకును కన్నభార్యని చూసి మురిసి పోయేడు నూకారావు — "ఎనిమిదో నెలకే పుట్టినా అన్ని నెలలూ నిండి కన్నబిడ్డలా ఉన్నాడు!" అన్నారు అమ్మలక్కలు

మరి దెయ్యం వాలేలేదు! కనిపించాలేదు!

క్రింది భాగంలోని యువకుడు ఖాళీచేసి పోతానని చెప్పరాగా, "దెయ్యం పోయింది! భయపడకు!" అన్నాడు నూకారావు నవ్వుతూ.

"దెయ్యం భయం నాకు లేదుసార్! నా పెళ్ళి సెటిలయింది! ఈ గది ఇద్దరికి చాలదు!" అన్నాడు రాంబాబు.

కనకం ముఖంలో నిరుత్సాహం... "వచ్చే ఏటికి తండ్రిగా మారతారన్న మాట!" గొంతులో రవ్వంత అసూయ.

"నాకు మాత్రం వదిలి వెళ్ళాలని ఉందా! కాని తప్పదు!" అన్నాడు నిట్టూరుస్తూ రాంబాబు!

మరి దెయ్యం వాలకపోవడం ఊరి వారికి నిరుత్సాహం కలిగింది!